మీ వార్త మాకు పంపండి: 92949 92992

14.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 88

TELANGANA CAPITAL

తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

కాంప్లిమెంటరీ కాపీ www.telanganacapitalnews.com

పేజీలు 04



# ఆత్మవిశ్వాసం ముందు.. అంగవైకల్యం బలాదూర్

- రోడ్డు ప్రమాదంలో అంగవైకల్యం వచ్చినా ఆత్మవిశ్వాసంతో ముందుకు..
- వెల్డింగ్ షాప్ నిర్వహిస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్న గట్టు మధు
- వికలాంగుల పెన్షన్ ఇప్పియ్యాలంటూ మంత్రికి వేడుకోలు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, చిగురుమామిడి: అవయవాలు సరిగా ఉన్న జీవించడం భారమవుతున్న నేటి సమాజంలో,అంగవైకల్యం ఉన్న ఆత్మవిశ్వాసంతో జీవిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు ఓ నిరుపేద యువకుడు.వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన గట్టు మధు దాదాపు మూడు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తన కాలును పోగొట్టుకున్నాడు.అంతటితో కృంగిపోకుండా ఆత్మవిశ్వాసం గుండె ధైర్యంతో ముందుకు వెళ్తున్నాడు మధు.నిరుపేద కుటుంబానికి చెందిన గట్టు మధుకు ముగ్గురు పిల్లలు,ఎలాంటి ఆస్తిపాస్తులు లేని మధు ఆరోగ్యం నుంచి కోలున్నాక. కృత్రిమ కాలుతో వెల్డింగ్ షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని వెళ్లదీసుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి పింఛన్ మంజూరు కాకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నైనా పెన్షన్ అందుతుందో ఏమో అని ఆశగా ఎదురు చూస్తున్నాడు గట్టు మధు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని కోరుతున్నాడు. వికలాంగుడి నైన తనను ప్రభుత్వం ఆదుకొని,ఎవరైనా దాతలు తోడ్పాటును అందించి ఆర్థిక సహాయం అందజేసి మరింత ఉపాధి కలిగేలా చూడాలని గట్టు మధు కోరుతున్నాడు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి/ ముస్తాబాద్:** పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ద్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్‌కు సంబంధించిన 176 చెక్కులను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతు సబ్బండ వర్గాల అభ్యున్నతికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని, వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ నీ ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచి నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందజేయడానికి పాటుపడుతున్నట్లు తెలిపారు. రైతును రాజును చేయడానికి ఆగస్టు లోపు రెండు లక్షల రుణ మాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. 200యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తూ పేదల ఇండ్లల్లో వెలుగులు నింపినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, రాబోయే రోజుల్లో నిరుపేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే ద్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ప్యాక్స్ చైర్మన్లు భాస్కర్ గౌడ్, బండి దేవదాస్, ఏమ్ఆర్ఓ, మాజి జెడ్పీటిసి మంజుల లింగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ),నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

**ముస్తాబాద్‌లో..**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో అర్హులైన 76మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ/షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లా దవాఖానలో కలెక్టర్ తనిఖీలు



# సిరిసిల్ల జిల్లా దవాఖానలో కలెక్టర్ తనిఖీలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిరిసిల్ల జిల్లా ఆస్పత్రిలో రోగులకు అవసరమైతే తన ఓ నెగిటివ్ రక్తము అందించేందుకు సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రకటించారు. ఈ సందర్భంగా దవఖానలోని ఎమర్జెన్సీ వార్డులు, బ్లడ్ బ్యాంక్, ఐ.సి.యు, మెటర్నిటీ వార్డ్, ఎస్.ఎన్.సి.యు, ఆపరేషన్ థియేటర్లు మిగతా విభాగాలను పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. ఏమేమీ ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంకులో రక్తం విలువలపై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు అవసరమైతే తన రక్తము అందిస్తా నని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆయా విభాగాల్లోని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈరోజ విధుల్లో ఎంత మంది డాక్టర్లు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ సంబంధించి అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పై రోగులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఐ.సి.యు,ఎస్ ఎన్ సి యు లోనీ ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి వైద్యులు తీసుకెళ్లారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో నీటి సమస్యపై రోగులు తెలుపగా, వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఇక్కడ ఆర్ఎం ఓ సాయికుమార్, వైద్యులు వినత, నికిత, నర్సులు వైద్య సిబ్బంది ఉన్నారు.



## శివసేన రెడ్డిని కలిసిన జిల్లా యూత్ కాంగ్రెస్ నేతలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్ గా బాధ్యతలు తీసుకున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేన రెడ్డి ని శనివారం హైదరాబాద్ తన కార్యాలయంలో కరీంనగర్ యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ మర్యాద పూర్వకంగా కలిశారు అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కిమ్ ఫహాద్, జీడి రవి తేజ, జిల్లా అధికార ప్రతినిధి గట్టు ప్రశాంత్, జిల్లా కార్యదర్శి గజన్ నాయక్, హరీష్ మునిగంటి, రాష్ట్ర జాయింట్ సక్రటరీ చిదురాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

### అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కరీంనగర్ జిల్లాలోని యుపిహెచ్‌సి బుట్టి రాజారామ్ కాలనీ, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సందర్శించడం జరిగిందని ముఖ్యంగా జిల్లాలో డెంగ్యూ వ్యాధి కేసులను వివరాలు తెలుసుకొని డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా దోమలు అభివృద్ధి చెందకుండా తీసుకోవలసిన చర్యల గురించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రతి మంగళ ,శుక్ర వారాలలో డ్రై డే ను పాటించి ఇండ్ల చుట్టూ పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా నీటి నిలువలను వెంటనే తొలగించవలెను వర్షపు నీరు ప్రధానంగా కూలర్లు, ఫ్రిడ్జ్ ట్రేలు, కొబ్బరి బోండాలు, పాడైపోయిన పాత్రలు, టైర్స్ మొదలగు వాటిలో నీరు నిలిచి దోమలు అభివృద్ధి చెందును కావున వారానికి రెండు రోజులు డ్రై డేను పాటించడం ద్వారా దోమలు అరికట్టి వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చని జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లేదా ఆశా కార్యకర్తను సంప్రదించి రక్త పరీక్ష చేసుకొని వ్యాధి నిర్ధారణ అయినట్లయితే మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించి వ్యాధి వ్యాప్తి చెందకుండా జాగ్రత్త పడవచ్చని అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి , డాక్టర్ సుజాత తెలిపారు.



## రోటోవేటర్ దొంగ అరెస్ట్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సుల్తానాబాద్:** వ్యవసాయ పనులకు వినియోగించే రోటోవేటర్‌ను దొంగలించి పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు ఓ దొంగ. పోలీసుల కథనం ప్రకారం శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ సుబ్బారెడ్డి వివరాలను వెల్లడించారు. ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన జంగా తిరుపతి రెడ్డి పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని అలాగే కొలనూరు లో 10 ఎకరాల భూమిని సాగు చేస్తూ జీవిస్తున్నాడని నిత్యం వ్యవసాయ పనులకు సుల్తానాబాద్ లో నివసిస్తూ తిరుపతిరెడ్డి రాకపోకలు సాగిస్తుండగా సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో తొగరి అశోక్ వ్యవసాయ భూమి వద్ద శక్తిమాన్ కంపెనీకి చెందిన లక్ష పదివేల రూపాయల రోట్ వెయిటర్ కనిపించడంతో దొంగ లించాలనే ఆలోచన రాగ కొత్తపల్లిలో ఉన్న తన ట్రాక్టర్ ను సుద్దాల గ్రామానికి తీసుకువచ్చి అశోక్ వ్యవసాయ పొలంలో ఉన్న రోటు వెయిటర్ ను ట్రాక్టర్కు తగిలించుకొని వెళ్లాడని సీఐ వివరించారు శనివారం పోలీసులు మండల కేంద్రంలోని వడ్డెరకాల అని సమీపాన వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ కు రోటు వెయిటర్ తగిలించుకొని వెళుతున్న తిరుపతిరెడ్డి అనుమాన స్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసుకొని చోరీకి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు కృషిచేసిన ఎస్సైలు శ్రవణ్ కుమార్ నరేష్ ఏఎస్ఐ తిరుపతి కానిస్టేబుల్ రమేష్ లను ఎస్సై అభినందించారు.



## అనారోగ్యంతో మృతిచెందిన ట్యాంగో

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జర్మన్ షెఫర్డ్ సంతతికి చెందిన పోలీస్ జాగిలం ట్యాంగో అనారోగ్యంతో ఈ శనివారం ఉదయం మరణించినది. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్. పి అఖిల్ మహాజన్,పోలీస్ అధికారులు , పోలీస్ జాగిలం హ్యాండ్లర్ లక్ష్మణ్ తో కలసి ట్యాంగో పై పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్యాంగో గత ఎనిమిది సంవత్సరాల నుండి జిల్లాలో 15 హత్య కేసులలో,84 దొంగతనాలలో మొత్తంగా 99 కేసులలో నిందుతులను, గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించి విధులు నిర్వహించదని కొనియాడారు. 2017 సంవత్సరంలో ట్యాంగో తన హ్యాండ్లర్ లక్ష్మణ్‌తో పాటుగా ఎనిమిది నెలల పాటు ఐ.ఐ.టి.ఎ ,మొయినాబాద్ నందు బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించగా జిల్లాలో ఎనిమిది సంవత్సరాలుగా సేవలందించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్, రాజా హ్యాండ్లర్ లక్ష్మణ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోనరావుపేట:** కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం సందు కనకవ్వ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా అందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాలుక సత్యం,గ్రామ శాఖ అధ్యక్షులు జోగ్రీగ వెంకటేశం, ఉపాధ్యక్షులు మంతెన నరేష్,తిక్కల సాగర్,యూత్ అధ్యక్షులు నాలుక వేణు ప్రధాన కార్యదర్శి కుమ్మరి తిరుపతి,నాలుక శ్రీకాంత్, నాలుక రాజేశం, గడ్డం రాజేశం, కుమ్మరి గంగరాజం,కుమ్మరి మల్లయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# అర్బన్ బ్యాంక్ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** ది కరీంనగర్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గం శనివారం పదవీ బాధ్యతలు చేపట్టింది. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి, జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ బ్యాంకు ఖాతాదారులు, సిబ్బంది సహకారంతో అభివృద్ధి చేపడుతామన్నారు. మూడు నెలల్లో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డివిడెంట్ ఫండ్ విడుదలకు కృషి చేస్తామన్నారు. త్వరలోనే గంగాధర నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవంతో పాటు కరీంనగర్ మెయిన్ బ్రాంచ్ పరిధిలో ఏటీఎం సెంటర్ ను ప్రారంభిస్తామని తెలిపారు. నూతన పాలకవర్గ సభ్యులైన పర్సన్ ఇంచార్జి కమిటీ సభ్యులు గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, ముక్క భాస్కర్, బీరం ఆంజనేయులు, మహ్మద్ కలీం ఖాన్, రేగొండ సందీప్, మూల లక్ష్మి రవీందర్ రెడ్డి, ఏ. విద్యాసాగర్, ఇ లక్ష్మన్ రాజు, ఎండీ. సమి యొద్దీన్, మంగి రవీందర్ లను ఘనంగా సన్మానించిన అర్బన్ బ్యాంక్ సిబ్బంది., శాలువాలతో సత్కరించి కాంగ్రెస్ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్, కామిడి రామిరెడ్డి, మూల రవీందర్ రెడ్డి, సర్దార్ దన్న సింగ్, పోరాండ్ల రమేష్, యం.డి. ఆమీర్, మూల జైపాల్, గంగుల దిలీప్, రాజ్ కుమార్, కుర్ర పోశయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పాంద్రాల లింగమూర్తి, అస్తపురం రమేష్, జ్యోతి, ఎండి.ఇమ్రాన్, శానవాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి అభినందన

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన రైతు బిడ్డ చెలిమెల నర్సింహరెడ్డి-దేవేంద్ర కుమారుడు చెలిమల జనార్ధన్ రెడ్డి చార్టర్డ్ అకౌంట్ (సి.ఎ)లో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా శనివారం పెద్దలింగాపూర్ తాజా మాజీ సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ చెలిమెల జనార్ధన్ రెడ్డిని అభినందించి సన్మానించినాడు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొట్టమొదటి సారిగా సిఎలో జనార్ధన్ రెడ్డి పాసైనాడని ఓ రైతు బిడ్డ ఓ విద్యావంతుడు కావడం కన్న తల్లింతండ్రులకు, గ్రామానికి గర్వకారణం అన్నారు.జనార్ధన్ రెడ్డి ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించి గ్రామానికి మంచి పేరు సంపాదించి ఉన్నతస్తాయిలో ఉండాలని కోరారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోనరావుపేట:** కోనరావుపేట్ మండలం సుద్దాల గ్రామంలో సోమశెట్టి మత్తవ్వకు యాభై ఆరు వేల రుపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ,మాజీ ఎంపీపీ కచ్చుకాయల ఎల్లయ్య అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిరటి సంజీవ్,పల్లి బుచ్చి రాములు, సుంకరి పర్శరాములు, బాధవేణి కనకసిద్ధిరాములు, కుడుకల గంగాధర్, నరేష్ , శ్రీనివాస్, సిద్ధిక్ పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారిపై చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** సిరిసిల్ల పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌లో శనివారం కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకపోవడం చాలా సిగ్గుచేటని బీజేపీ సీనియర్ నాయకులు అన్నల్ దాసు వేణు మండిపడ్డారు.ఇది పూర్తిగా అధికారుల వైఫల్యమేనని వెనుక ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫొటో పెట్టకపోవడం చాలా బాధాకరం అని,ప్రజలచే ఎన్నుకోబడిన ఎంపీ ని కనీసం అధికారులు గౌరవించకపోవడం చాలా దుర్మార్గపు చర్య అని అన్నారు.అదికారుల తీరుతో ప్రజలే ముక్కు మీద వేలు వేసుకున్న పరిస్తితి దాపూరించిదని దీనిపై తప్పకుండా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారి పై చర్యలు తీసుకోవాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు





# పిడిఎస్ బియ్యం పట్టివేత

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** మండలం లోని గునుకుల కొండాపూర్ చీమలకుంటపల్లి గ్రామాల మధ్యన ఉన్న వరద కాలువ సమీపంలో శనివారం ఉదయం అక్రమంగా నిలువ చేసిన ఏడు క్వింటాళ్ల పిడి ఎస్ బియ్యం ను ఎస్సై తాండ నరేష్ పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ బియ్యం రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బియ్యం అక్రమంగా నిలువ చేసిన బత్తుల లచ్చయ్య పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బెజ్జంకి డాక్టర్ల అరుదైన శస్త్ర చికిత్స

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** 19 సంవత్సరాల యువకుడికి ప్రమాదవశాత్తు కుడికాలు ఎముక విరిగి రక్తనాళం తెగిపోయింది. సాధారణంగా రక్తనాళం తెగిపోతే ఆ కాలును తీసివేయాల్సిందే. కల్లేపల్లి కి చెందిన డాక్టర్ దారం అశోక్ రెడ్డి, విరపూర్ కి చెందిన డాక్టర్ మామిడి అనిల్ రెడ్డి ఇరువురూ కలిసి కరీంనగర్‌లోని ఆదర్శ ఆసుపత్రి లో ఆ యువకుడికి ఆరు గంటల పాటు శ్రమించి శస్త్ర చికిత్స చేసి, రక్తనాళాన్ని తిరిగి జోడించినారు. అలాగే ఎముకకు ఇంప్లాంట్ వేయడం కూడా జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇలాంటి శస్త్ర చికిత్స జరగటం ఇదే మొదటిసారిగా పలువురు చెబుతున్నారు. ఇరువురు డాక్టర్లు బెజ్జంకి మండల వాసులు కావటం విశేషంగా చెప్పుకోవచ్చు.



# పర్యావరణాన్ని రక్షించుకుందాం

## సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** రాష్ట ప్రభుత్వం చేపట్టిన 75 వ వనమహొత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచడం ప్రభుత్వ బాధ్యతే అని కాకుండా సామాజిక బాధ్యతగా చూస్తేనే భావితరాలకు మంచి కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించవచ్చని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు శనివారం ఇల్లంతకుంట మండలం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వనమహొత్సవం కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా హాజరై మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యేలు వారు మాట్లాడుతూ చెట్లను పెంచడం ప్రభుత్వ బాధ్యతగా చూడకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు మంచి కాలుష్యరాహిత సమాజాన్ని అందిస్తామని ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే సత్యనారాయణ, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మోగిలి, ఇల్లంతకుంట ఎంపీపీ వి వెంకట రమణ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస మూర్తి ఎస్.ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అయ్యబాబోయ్.. దోమ...



- వర్షాకాలంలో పారిశుద్ధ్యం లోపిస్తే అంతే సంగతులు
- విష జ్వరాల బారిన పడే అవకాశాలు మెండు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** దోమ.. పేరు చిన్నదైనా అది కాటు వేస్తే చాలు మంచాన పడాల్సిందే. తీవ్రమైతే చావాల్సిందే.. ఆడదోమ కుట్టిందా ఫైలేరియా బారిన పడాల్సిందే. వర్షాకాలం వచ్చిందంటే మనుషుల ప్రాణాలు హరి అంటున్నాయి. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడంతో చెత్తాచెదారం రోడ్లపై ఉండడంతో విపరీతంగా దోమలు వృద్ధి చెందుతున్నాయి. వర్షపు నీరు నిలిచి మురికి కూపాలు తయారు అయ్యి, వాటికి ఆవాసంగా, నివాసయోగ్యంగా మారుతున్నాయి. దోమకాటుతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ అత్యంత అవసరమని వైద్య నిపుణులు తేల్చి చెప్తున్నారు. బెజ్జంకి మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాలలోని పలు ప్రాంతాలలో నీరు నిలిచి పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారు మారింది. ఇప్పటికే మండల కేంద్రం బెజ్జంకితో పాటు పలు గ్రామాలలో చిన్నపాటి వర్షాలకు నీరు నిలిచి దోమల వ్యాప్తికి కారణమవుతుంది.

### చర్యలు చేపట్టాల్సిందే

అన్ని గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులను కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉదయం పూట డ్రైనేజీలలోను, గుంతలలోనూ, మలాథియాన్ ను స్ప్రే చేయాలి. నానబెట్టిన ఆయిల్ బాల్ లను డ్రైనేజీలలో వదిలి పెట్టాలి. దానివల్ల లార్వా నాశనం అవుతుంది. సాయంత్రం వేళ ఫాంగ్గింగ్ యంత్రం ద్వారా పొగ వదలాలి. విశాలంగా ఉండే డ్రైనేజీలలో గుంబుచ్చియా అనే చేపలను వదిలిపెట్టాలి. ఈ చేపలు దోమలను తింటాయి. ఇలాంటి చర్యలు చేపట్టకపోతే దోమలు మరింత విజృంభించే అవకాశం ఎక్కువగా ఉంది.

### ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలదే. నిలువ ఉన్న నీటి గుంతలలో క్రిమిసంహారక మందులు, గడువుతీరినవి అయినా సరే, కిరోసిన్ లేదా వాడిన ఇంజన్ ఆయిల్ లో ముంచిన గుడ్డలను వేయాలి. మురుగునీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలి. నీటి ట్యాంకులు, డ్రమ్ములపై మూతలు సరిగా ఉంచుకోవాలి. ఇంటిలో గాని ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో ఖాళీ ప్లాస్టిక్ డబ్బాలు, పాత టైర్లు పనికిరాని కూలర్లు, డ్రంబులు ఇంట్లో ఉన్న వాడుకోని రోళ్ళు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, సీసాలు లేకుండా చూసుకోవాల్సిందే. కిటికీలకు తలుపులకు జాలీలు మేష్ డోర్లు బిగించుకోవాలి. వ్యక్తిగత రక్షణకు కాయిల్స్, ఆల్ అవుట్ లాంటివి వాడుకోవాలి. మన శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచేలా దుస్తులు ధరిస్తే ఇంకా మంచిది. ఇంటి పరిసర ప్రాంతాలలో ఔషధ గుణాలు ఎక్కువగా ఉన్న మొక్కలు నాటుకుంటే చాలా మంచిది. వీటిలో వామాకు, తులసి, పుదీనా, గ్యాస్ లెమన్ లాంటి తదితరుల మొక్కలు నాటుకుని పెంచుకుంటే దోమలను నివారించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే నీరు నిలిచి ఉన్న ప్రదేశాలలో వేప నూనె చల్లితే నీటిలో ఉన్న దోమలతో పాటుగా, లార్వా కూడా చనిపోతుంది. వేప నూనెలో యాంటీ వైరల్, యాంటీ ఫంగస్, యాంటీ బ్యాక్టీరియా, వంటి గుణాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే నేరుగా కొబ్బరి నూనె గాని, వేప నూనె మరియు కొబ్బరి నూనె సమానంగా కలిపి ఒంటికి రాసుకుంటే మంచిది. సుమారు 8 గంటల వరకు దోమలు కుట్టకుండా కాపాడుకోవచ్చును. ఈ వర్షాకాలంలో కాచి వడబోసి చల్లార్చిన నీటిని తాగితే చాలా మంచిది. వేడివేడి ఆహార పానీయాలను తీసుకోవాలి. బయట ఫుడ్ తినకపోవడం చాలా మంచిది. ఇంటిలో ప్రతిరోజు ఫినాయిల్ లాంటి వాటితో ప్రతిరోజు తుడుచుకుంటే చాలా మంచిది.

### దోమలు కుడితే వచ్చే వ్యాధులు

**మలేరియా..**

ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల మలేరియా వ్యాధి సోకుతుంది. మలేరియాతో బాధపడుతున్న రోగిని దోమ కుట్టడం వల్ల దాని కడుపులోకి వ్యాధికారక పరాన్న జీవి ప్రవేశించి అక్కడ పెరుగుతుంది. అదే దోమ మరో వ్యక్తిని కుట్టినప్పుడు ఆ వ్యక్తి రక్తంలోకి చేరి మలేరియాకు కారణం అవుతుంది. చలి, వణుకుతో పాటు, జ్వరం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, జ్వరం వస్తూ పోతూ ఉంటుంది.

**డెంగీ**

పగటి సమయంలో కుట్టే మోడీస్ అనే ఆడదోమల ద్వారా డెంగీ వ్యాధి సంక్రమిస్తుంది. ఈ దోమ మోకాలి ఎత్తు వరకు మాత్రమే కుడుతుంది. ఇది సాధారణ వైరస్ జ్వరం. ఒంటినొప్పులు, కీళ్ల నొప్పులతో, జ్వరం మొదలవుతుంది. ప్లేట్లెట్లు అమాంతం తగ్గిపోయి హఠాత్తుగా తీవ్ర జ్వరం రావడం జరుగుతుంది. ఎముకలు, కండరాలు భరించలేని నొప్పి, శరీరం పై ఎర్రని దద్దుర్లు, వాంతులు, వికారం, నోరు ఎండిపోవడంతో పాటుగా చిగుళ్ళు, ముక్కు ద్వారా రక్తం వస్తుంది.

**మెదడువాపు**

క్యూలెక్స్ అనే ఆడదోమ కుట్టడం వల్ల మెదడువాపు వ్యాధి వస్తుంది. జపనీస్ ఎక్స్ ఫలైటీస్ వైరస్ ద్వారా ఇది వ్యాపిస్తుంది. సహజంగా రెండు సంవత్సరాల నుండి 14 సంవత్సరంలో పిల్లలకు ఈ వ్యాధి వస్తుంది. ఆకస్మికంగా జ్వరం వచ్చి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. విపరీతమైన తలనొప్పి వాంతులు కావడం అపస్మారక స్థితికి లోను కావడం జరుగుతుంది. శరీరంలో ఒకపక్క పక్షవాతానికి గురి కావడం, లేదా ఫిట్స్ రావడం కూడా జరగవచ్చు.

**చికెన్ గున్యా**

ఎడిస్ అనే దోమ వలన ఈ వ్యాధి వస్తుంది. కాళ్లు, చేతులు కీళ్లలో వాపులు రావడం, నడవలేని పరిస్థితి ఏర్పడుతుంది. జ్వరంతో మనిషి బలహీనంగా తయారు అవుతాడు. తలనొప్పి, వాంతులు, వికారంతోపాటు హఠాత్తుగా జ్వరం, కీళ్ల నొప్పులు సరిగా నిలబడలేకపోవడం జరుగుతుంది.


**ఫైలేరియా**

క్యూలెక్స్ దోమ ద్వారా ఫైలేరియా వస్తుంది. దీనిని బోధకాలు అని కూడా అంటారు. తరచుగా జ్వరం, సంకల్లో, గజ్జల్లో గడ్డలు కట్టడం, అవయవాలు వాపు, చేతులు, స్థనాలు,వరిబీజం జ్ఞానేంద్రియాలు పాడవుతాయి.

### నివారణ చర్యలు చేపడుతున్నాం

**- బెజ్జంకి ఎంపీడీవో లక్ష్మప్ప**

ఈ వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాం. ఎప్పటికప్పుడు అన్ని శాఖల అధికారులతో అనుసంధానం కావిస్తూ, ప్రత్యేక దృష్టిని సారించాం. దోమలు, ఈగల నివారణకు అన్ని గ్రామాలలో వాడవాడలా మందులను పిచికారి చేయాలని, మురికి కాలువలు శుభ్రపరచాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఫాగింగ్ యంత్రాలను వాడుకోవాలని, అన్ని గ్రామాల కార్యదర్శులకు సూచనలు చేయడం జరిగింది. మంచినీటి ట్యాంకులలో, బావులలో, క్లోరినేషన్ కు ఆదేశాలు జారీ చేశాం.



## అంబానీ పెళ్లిలో జాన్వీ జిగేల్

అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ చాలా మంది మిరుమిట్లు గొలిపేలా హాజరయ్యారు. వారిలో నటి జాన్వీ కపూర్ అద్భుతమైన ఆభరణాల బంగారు లెహంగాలో నిలబడి అందరినీ విస్మయానికి గురిచేసింది. ఆమె ప్రియుడు శిఖర్ పహారియా జాన్వీని ఆనందంతో మురిసిపోయేలా చేయడంతో ఆమె హైప్ చేయడం ఆపలేకపోయింది. సాయంత్రం వేళ జాన్వీ వేసుకున్న దుస్తుల్లో అద్భుతంగా ఏమీ లేదు. ఆమె స్ట్రాపీ బ్లౌజ్ మరియు తక్కువ నడుము స్కర్ట్‌తో కూడిన బంగారు బెజ్వెల్డ్ లెహంగా ధరించింది. యాక్సెసరైజ్ చేయడానికి, జాన్వీ చోకర్, చాంద్‌బాలిస్, మాంగ్ టీకా, బ్యాంగిల్స్ మరియు రింగులను ఎంచుకుంది. కాంస్య రూపం, మాట్టే బేస్, గులాబీ పెదవులు, కోహ్లీ-రిమ్డ్ కళ్ళు ఉన్న ఆమె అలంకరణ ఆమె దుస్తులతో సంపూర్ణంగా సమన్వయం చేయబడింది. శిఖర్ పహారియా, జాన్వీకి నిరంతర మద్దతుగా ఆమె ఫోటోగ్రాఫర్‌లకు పోజులిచ్చేటప్పుడు ఆమెను ఉత్సాహపరుస్తూ, నవ్వుతూ కనిపించింది. అతని ఉత్సాహభరితమైన మద్దతు ఆకర్షణీయమైన సాయంత్రానికి హృదయపూర్వక స్పర్శను జోడించింది, ఇద్దరి మధ్య లోతైన బంధాన్ని చూపుతుంది.